వై.యస్.ఆర్ .జిల్లా గెజిటు

Y.S.R District Gazette
(EXTRA – ORDINARY)
Published by Authority

| Gazette No. 80 | Kadapa | Dt: 16.10.2021 |
|---|---|---|


**PROCEEDINGS OF THE SPECIAL COLLECTOR, GNSS., KADAPA**

**Ref.No.B/321/2021 -** Notification by the Government **Dt:16.10.2021**

**ఫారం నెం.7**

**భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందు హక్కు, పారదర్శకత చట్టము** 2013 **సెక్షన్** 19(1)**మరియు** 25 (1) **నియమం ప్రకారం**

ఇందువలన పై చట్టములోని సెక్షన్ 19(1)ప్రకారము సంక్రమించిన అధికారాలను అనుసరించి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప వారు ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను కడప జిల్లా చిన్నమండెం మండలములోని పడమటికోన **గ్రామములో** ఉన్న ఎకరములు**1.70**సెంట్లు పట్టా భూమిని ప్రజాహిత కార్యాలకు అనగా ఎవిఆర్ హంద్రినీవా సుజల స్రవంతి ద్వారా ఎడమ ప్రధానకాలువకొరకు తీసినమట్టిని నింపుటకు కి.మీ. **512.950** నుండి కి.మీ. **513.000** వరకు,భూసేకరణ అవసరమైవున్నదని ప్రకటించుచూ, ఇదే చట్టములోని విభాగము **15** మేరకు, ఆసక్తి గలవ్యక్తులను విచారించి ఎటువంటి అభ్యంతరములు లేవనియు మరియు రిక్వయిరింగ్ బాడీవారు సదరు భూసేకరణకు కావలసిన నిధులు ఆన్ లైన్ చేసినందువలన ఈ క్రింద కనబరచిన షెడ్యూల్డు దాఖలా భూములకు డిక్లరేషన్ ఇవ్వడమైనది.

**డిక్లరేషన్**

2013వ సంవత్సరం చట్టము **30** లోని సెక్షన్ **19(1)** (కేంద్ర చట్టము **30/2013**) క్రింద ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప వారు క్రింది షెడ్యూలులో చూపబడిన ఎకరములు**1.70**సెంట్లు విస్తీర్ణము గల పట్టా భూమి ప్రజా ప్రయోజనమునకై అనగా ఎవిఆర్ హంద్రినీవా సుజల స్రవంతి ద్వారా ఎడమ ప్రధానకాలువ కొరకు తీసిన మట్టిని నింపుటకు కి.మీ. **512.950**నుండి కి.మీ. **513.000** వరకు అవసరమని ఇందు మూలముగా డిక్లరేషన్ ఇవ్వడమైనది.

# షెడ్యూల్

**గ్రామము : పడమటికోన మండలము : చిన్నమండెం**

| సంఖ్యా | సర్వే నంబరు | మొత్తము విస్తీర్ణం(ఎకరములలో) | అక్విజేషన్ క్రింద తీసుకున్న విస్తీర్ణం (ఎకరములలో) | ఆసక్తి గల వారి పేరు మరియు అడ్రస్సు | హద్దులు | | | | చెట్లు, కట్టడాలు వగైరా వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| **పట్టా భూములు** | | | | | | | | | |
| 1 | 530/2ఎ | 0.35 | 0.195 | పాలగిరి సంజివరాజు తండ్రి పి.రామరాజు | 535 536 | 530/1బి | 532 | 530/1ఎ | -- |
| 2 | | | 0.14 | ముంగర లోక భాందవ తండ్రి సచ్చిధానంద | | | | | |
| 3 | | | 0.015 | మిగులు | | | | | |
| 4 | 532/1 | 0.65 | 0.21 | కుమారకాలవ నారాయణ తండ్రి వెంకటరమణ | 533 534 535 | 531 524 | 532/2 | 530 | -- |
| 5 | | | 0.44 | కుమారకాలువ శ్రీధర్ తండ్రి వెంకటరమణ | 105 & 106 | 103 | 102/3 | 102/1 | -- |
| 6 | 545 | 0.60 | 0.60 | వేంపల్లి రాజా సాట్ చిన్న నభిసాబ్ | 539/1ఎ | 545 | 545 | 544 | -- |
| | 539/1బి | 0.10 | 0.10 | | 539 | 547 | 562 | 539 | |
| | **మొత్తం** | | **1.70** | | | | | | |

భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందు హక్కు, పారదర్శకత చట్టము 2013**లోని** సెక్షన్ 16(1)ప్రకారము పునరావాసం, పునఃస్థాపన సర్వే మరియు ప్రభావిత కుటుంబాల గణన పడమటికోన గ్రామములో తేది **29.01.2020**న జరుపబడినది.మరియు సెక్షన్ 16(2) ప్రకారము శూన్య (నిల్) ముసాయిదా పునరావాస మరియు పునఃస్థాపన కల్పనా పథకం తయారు చేసి భూసేకరణ వలన ప్రభావిత కుటుంబాలు ఏవియు లేవని ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ & సంయుక్త కలెక్టర్,కడప వారికి సమర్పించగా వారు ఆమోదించడమైనది.పిదప గ్రామములో పై చట్టంలోని సెక్షన్

16(5) ప్రకారముప్రజలు మరియు ఆసక్తి కలిగిన వ్యక్తుల నుండి అభ్యంతరాలు మరియు అభిప్రాయములు స్వీకరించుటకుపడమటికోనగ్రామం నందు ముసాయిదా పథకమును ప్రచురించి 15-07-2020 వ తేదిన ఉదయం 11.00 గం.లకు గ్రామ సభ నిర్వహించగా,ఎటువంటి అభ్యంతరాలు తెలియచేయలేదు/రాలేదు.సెక్షన్ 16(6) ప్రకారం తుది పునరావాస మరియు పునఃస్థాపన కల్పన శూన్య(నిల్) పథకమును జిల్లా కలెక్టర్,కడప వారికి సమర్పించగా సెక్షన్ 17(1) ప్రకారం జిల్లా కలెక్టర్ వారు ఆమోదించడమైనది.

పై భూములను వివరించు పటము ఆసక్తి కలిగిన వ్యక్తులు కార్యాలయపు పని గంటలలో తనిఖి చేయు నిమిత్తము ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), కడప వారి కార్యాలయము నందు ఉంచడమైనది.

ఈ భూసేకరణ ద్వారా పునరావాసము మరియు పునరుపాధికి ప్రభావితమగు కుటుంబములు ఏవియును లేనందువలన పునరావాస ప్రాంతమును గుర్తించు అవసరము లేదు.

**గమనిక:** ఈ బహిరంగ ప్రకటనను http://kadapa.nic.in అను వై.ఎస్.ఆర్. కడప జిల్లా అధికారిక వెబ్ సైట్ లో చూచుకొనుట కొరకు ఉంచడమైనది.

సం/- **యం రామ్ మోహన్,**

**ప్రత్యేక కలెక్టరు** (**భూ**.**సే**.),

**జి.ఎస్.ఎస్.ఎస్**., **కడప**.